భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

11, జనవరి 2026, ఆదివారం

భారత్ సమాచార్

# రేపు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ




***భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా***: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హిందూ ఉత్సవ సమితి మహిషా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని స్థానిక నరసింహ కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పి.కాశీనాథ్ తెలిపారు.మహిళలు ఉదయం 11 గంటలకు ముగ్గులు తీసుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 30 గ్రాముల వెండి నాణెం, 20 గ్రాముల వెండి, 10 గ్రాముల వెండి నాణెం అందించి పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ముగ్గుల పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మల్లేష్, డా.నగేష్, రాజేశ్వర్,యోగేష్,శ్రీనివాస్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

© 2026 Bharath Samachar